ఆన్‌లైన్‌లో 10న యోగాసనాల పోటీలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 10న ఆన్‌లైన్‌లో యోగాసనాల పోటీలను నిర్వహించనున్నట్లు ఆయుష్ కమిషనర్ కల్నల్ వి రాములు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 21న విజయవాడలో 8వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పూర్తి వివరాలకు ఫోన్ నంబరు 9441014521ను సంప్రదించాలని, ఆసనాల స్థితిలో ఉన్న చిత్రాలను ఫొటోలను advyoga2022@gmail.comఅనే ఇ-మెయిల్‌కు పంపాలని కోరారు.

డిజిపి అపాయింట్‌మెంట్ కోరిన పవన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

డిజిపి కెవి రాజేంద్రనాథ్‌రెడ్డిని కలిసేందుకు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కల్యాణ్ అపాయింట్ కోరారు. రాష్ట్రంలో శాంతిభద్రతలతో తమ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు మోపడం, వేధింపులు తదితర అంశాలపై మాట్లాడేందుకు తనతో పాటు వచ్చే ప్రతినిధి బృందానికి సమయం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ డిజిపికి లేఖ రాశారు.

టిడిపిలోనే దివ్యవాణి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

టిడిపి అధికార ప్రతినిధి దివ్యవాణి ఆ పార్టీని వీడుతున్నట్లు ట్విటర్‌లో ప్రకటించారు. మూడేళ్ల పాటు టిడిపి కోసం కష్టపడితే 'మహానాడు'లో కనీస గుర్తింపు కూడా లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు టిడిపి క్రమ శిక్షణా సంఘం అధ్యక్షులు ట్విట్టర్‌లోనే పోస్టు చేశారు. అనంతరం ఆమెతో సంప్రదింపులు జరిపారు. అర్జునుడుతో మాట్లాడిన అనంతరం దివ్యవాణి తన రాజీనామాను వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటించారు. రాజీనామా చేస్తున్నట్లు పెట్టిన పోస్టును కూడా ఆమె ట్విట్టర్ నుంచి తొలగించారు. దీంతో టిడిపి అధికార ప్రతినిధిగా ఆమె కొనసాగుతారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.

అక్టోబరులోగా థార్మిక కమిటీలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

దేవాదాయశాఖలో సమస్యల పరిష్కారం కోసం ధార్మిక పరిషత్తు సభ్యుల నియామకాలు త్వరలో ప్రభుత్వం చేపట్టనున్నట్లు దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు. మంగళవారం సచివాలయంలోని రెండో బ్లాక్‌లో దేవాదాయ శాఖపై ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. సిజిఎఫ్‌కు సంబంధించి ఆరుగురు సభ్యులతో ఓ కమిటీని వేయాలని, ఎండోమెంట్‌శాఖ ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. 13 ఉమ్మడి జిల్లాల స్టాండింగ్ కమిటీల కాలపరిమితి అక్టోబరుతో ముగియనుంది. ఈ నేపథ్యంలో కొత్త జిల్లాలతో కలుపుకుని 26 జిల్లాలకు నూతనంగా స్టాండింగ్ కమిటీలను నియమించాలని సమావేశం నిర్ణయించింది.

గోదావరి డెల్టాలో 'ముందస్తు' ఖరీఫ్

నేడు కాల్వలకు సాగు నీటిని విడుదల చేయనున్న మంత్రి అంబటి

క్లోజర్ పనులు పూర్తి కాకపోవడంతో రైతుల అసంతృప్తి

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన'ముందస్తు వ్యవసాయ ప్రణాళికలో భాగంగా ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ నుంచి పాత ఉభయ గోదావరి జిల్లాల్లోని సాగు నీటి కాలువకు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు బుధవారం నీటిని విడుదల చేయనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. నవంబరులో భారీ వర్షాలు, వరదల నుంచి రైతులను రక్షించేందుకు ముందస్తు ఖరీఫ్‌ను చేపడుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. ధవళ్శరంలోని కాటన్ బ్యారేజీ నుంచి తూర్పు, మధ్య, డెల్టా పశ్చిమ కాల్వల ద్వారా ఉభయ గోదావరి జిల్లాలకు సాగు, తాగునీరు అందిస్తుంటారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 5.54 లక్షల ఎకరాలు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 4.50 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. ఏటా ఏప్రిల్‌లో నెలాఖరుకు కాలువలకు నీటి సరఫరా నిలిపేసి జూన్ 15 నాటికి సాగు నీటిని విడుదల చేసేవారు. ఈ ఏడాది 15 రోజుల ముందుగానే నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం ధవళేశ్వరం బ్యారేజీ వద్ద మూడు టిఎంసిల నీరు నిల్వ ఉందని అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఈ నీరు నారుమళ్లు, తడుల వరకూ సరిపోతుందని చెప్తున్నారు. రైతులు సాగుకు సన్నద్ధం అవుతున్నారు.

పూర్తి కాని క్లోజర్ పనులు

కాలువలకు బుధవారం నుంచి విడుదల కానున్నా క్లోజర్ పనులు నేటికీ పూర్తి కాలేదు.దీంతో, ఆయకట్టు శివారు భూములకు నీటి కొరతతో పాటు ముంపు సమస్య తలెత్తే అవకాశం ఉందని రైతులు అంటున్నారు. క్లోజర్ పనులను వెంటనే పూర్తి చేయాలని కోరుతున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఈ ఏడాది రూ.43 కోట్లతో 275 క్లోజర్ పనులకు ఆమోదం లభించింది. కోనసీమలో 212 పనులు, తూర్పుగోదావరిలో 22, కాకినాడలో 41 పనులు చేపట్టాల్సి ఉంది. స్లూయిజ్‌ల నిర్మాణాలు, మరమ్మతులు, కాలువల్లో పూడికతీతలు, గుర్రపు డెక్క తొలగింపు, రిటైనింగ్ వాల్స్, షట్టర్ల మరమ్మతులు వంటి పనులు వీటిలో ఉన్నాయి. ఈ పనులకు గానూ రెండు విడతల్లో టెండర్లు పిలిచారు. మరమ్మతులు, నిర్మాణ పనుల కోసం మే 16న, తూడు, గుర్రపు డెక్కను తొలగింపు పనులకు మే 23న టెండర్లకు గడువు తేదీ నిర్ణయించారు. గతేడాది రూ.21 కోట్లతో 178 పనులకు పరిపాలనా ఆమోదం లభించినప్పటికీ 30 రోజులు వ్యవధిలో పూర్తి స్థాయిలో పనులు పూర్తి కాలేదు. దీంతో, రబీలో శివారు భూములకు నీరందలేదు. మోటార్ల ద్వారా పంటలకు తడి పెట్టుకోవాల్సి వచ్చింది. స్లూయిజ్ గేట్ల లీకుల కారణంగా కోనసీమలో కొన్ని ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. గత పనులకు సంబంధించి రూ.60 కోట్ల వరకూ ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టింది. దీంతో, ఈ ఏడాదికి సంబంధించి తాజాగా పిలిచిన టెండర్లకు కాంట్రాక్టర్లు పెద్దగా ఆసక్తి చూపనట్లు సమాచారం.

పనులకు ఇబ్బంది ఉండదు

తూర్పు డెల్టాలో 41 పనులకు ఆమోదం లభించింది. ఏడు పనులకు మంగళవారం టెండర్లు తెరిచారు. రెండింటికి రెస్పాన్స్ లేదు. మిగిలిన 34 పనులకు సంబంధించిన టెండర్లు బుధ, గురువారాల్లో తెరుస్తాము. కాలువలకు నీటిని విడుదల చేసినా పనులకు ఎలాంటి ఇబ్బందీ ఉండదు.

- డివి.రామ్‌గోపాల్, ఇఇ, తూర్పు కెనాల్

కాకినాడ డిఆర్‌డిఎ పిడి కార్యాలయం వద్ద ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న సంఘం కాకినాడ జిల్లా గౌరవాధ్యక్షురాలు జి.బేబిరాణి

ఉద్యోగ భద్రత కల్పించండి

- **వెలుగు విఒఎల ఆందోళనలు**

ప్రజాశక్తి - యంత్రాంగం

ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ వెలుగు విఒఎలు మంగళవారం ఆందోళన చేపట్టారు. ఎపి వెలుగు విఒఎ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యాన డిఆర్‌డిఎ పిడి కార్యాలయాల ఎదుట నిరసన తెలిపారు. తూర్పుగోదావరి, కోనసీమ, కాకినాడ జిల్లాలో డిఆర్‌డిఎ పిడి కార్యాలయాల వద్ద ధర్నాలు చేపట్టారు. వయోపరిమితి సర్క్యులర్‌ను రద్దు చేయాలని, మూడేళ్ల సర్వీసు పూర్తిచేసిన యనిమేటర్లు, పురుష విఒఎల తొలగింపు ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. డ్వాక్రా గ్రూపుల విలీనాన్ని రద్దు చేయాలని కోరారు. పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని నినదించారు. అనంతరం అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. విశాఖ, అనకాపల్లి జిల్లాల్లోని డిఆర్‌డిఎ కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించారు. కర్నూలు కలెక్టరేట్ ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని నినాదాలు చేశారు. పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నంద్యాలలో బొమ్మల సత్రం నుండి సిఎల్‌ఆర్‌సిపిడి కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడే ధర్నా నిర్వహించారు. సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అధికారులకు సమర్పించారు. ప్రకాశం జిల్లా ఒంగోలులోని డిఆర్‌డిఎ పిడి ఆఫీసు వద్ద ధర్నా నిర్వహించారు.

ఒంటి గంట వరకే అంగన్వాడీ సెంటర్లు

- **యూనియన్ వినతి**

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో నెలకొన్న ఎండల తీవ్రత దృష్ట్యా జూన్ నెల మొత్తం అంగన్వాడీ సెంటర్లను మధ్యాహ్నం ఒంటి గంటకు మూసేసి అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీవర్కర్లు ఇళ్లకు వెళ్లేందుకు అవకాశం కల్పించాలని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి ఎఆర్ అనూరాధను ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ కోరింది. ఈ మేరకు యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శి జి బేబిరాణి, కె సుబ్బరావమ్మ మంగళవారం లేఖ రాశారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ప్రీస్కూల్ విద్యార్థులు, అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీలు ఎండదెబ్బకు గురవుతున్నాయని తెలిపారు. ఇలాగే కొనసాగితే అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని జూన్ నెల మొత్తం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మాత్రమే అంగన్వాడీలు నడిపేందుకు అధికారులకు ఆదేశాలివ్వాలని విజ్ఞప్తి చేశారు.

యుఎస్‌లో బాపట్ల మహిళ మృతి

ప్రజాశక్తి-అద్దంకి (బాపట్ల జిల్లా)

అమెరికాలోని ఫ్లారిడాలో ప్యారాచూట్ ప్రమాదానికి గురై మంగళవారం బాపట్ల జిల్లాకు చెందిన కుటుంబంలోని మహిళ మృతి చెందింది. ఆమె కుమారుడు స్వల్ప గాయాలయ్యాయి. యద్దనపూడి మండలం, చింతపల్లిపాడుకు చెందిన అనపర్తి వాసుకి సుప్రజ(34)తో 15 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న వాసు 11 ఏళ్ల క్రితమే చికాగోలో కుటుంబంతో సహా స్థిరపడ్డారు. వీరికి ఒక కుమారుడు అక్షిత్‌చౌదరి, కుమార్తె అతిథ ఉన్నారు. పిల్లలకు సెలవులు కావడంతో ఈ కుటుంబంతో పాటు మరో నాలుగు కుటుంబాలు ఫ్లోరిడాకు 12 రోజుల విహార యాత్రకు వెళ్లాయి. ఐదో రోజైన మంగళవారం తెల్లవారుజామున సుప్రజ తన కుమారుడు అక్షిత్‌తో ప్యారాచూట్ ప్లేయింగ్ చేస్తున్నారు. పార్యాచూట్ విఫలమై కుప్పకూలి అందులో ఉన్న తల్లి కొడుకు కిందపడిపోయి సుప్రజకు తీవ్ర గాయాలు అక్షిత్‌కు స్వల్ప గాయాల య్యాయి. ఆమెను వెంటనే హాస్పిటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. అక్షిత్‌కు స్వల్ప గాయాలయ్యాయి. మరో రెండురోజులలో సుప్రజ మృతదేహం స్వగ్రామానికి చేరుకునే అవకాశం ఉందని ఆమె తండ్రి శ్రీనివాసరావు తెలిపారు.

సెన్సెక్స్ 359 పాయింట్ల పతనం

ముంబయి : వరుసగా మూడు సెషన్లలో లాభాలు నమోదు చేసిన దేశీయ స్టాక్ మార్కెట్లకు జిడిపి గణంకాల భయాలతో పాటు చమురు ధరల సెగ తగిలింది. గడిచిన ఆర్థిక సంవత్సరం 2021-22లో భారత జిడిపి పడిపోవచ్చన్న అంచనాలు మదుపర్ల విశ్వాసాన్ని దెబ్బతీశాయి. ఈ పరిణామాల మధ్య సోమవారం బిఎస్ఇ సెన్సెక్స్ 359 పాయింట్లు లేదా 0.64 శాతం కోల్పోయి 55,566కు పడిపోయింది. అదే బాటలో ఎన్ఎస్ఇ నిఫ్టీ 77 పాయింట్ల నష్టంతో 16,584 వద్ద ముగిసింది. నిఫ్టీ-50లో ఒఎన్‌జిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎన్‌టిపిసి, కోల్ ఇండియా, పవర్ గ్రిడ్, ఎస్‌బిఐ లైఫ్, అపోలో హాస్పిటల్స్ సూచీలు అధికంగా లాభపడిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి. మరోవైపు సన్ ఫార్మా, కొటాక్ బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సి, ఎస్‌బిఐ, రిలయన్స్ ఇండస్ట్రీస్ సూచీలు అధికంగా నష్టపోయిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. రంగాల వారిగా నిఫ్టీలో రియాల్టీ ఏకంగా 2.2 శాతం, పిఎస్‌యు బ్యాంకింగ్ 1.1 శాతం చొప్పున అధికంగా నష్టపోగా.. మిగితా రంగాలన్నీ కూడా ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. అంతర్జాతీయ ముడిచమురు ధరలు రికార్డ్ స్థాయికి చేరడంతో ఉదయం నుంచే మార్కెట్లు పడిపోవడం ప్రారంభించాయి.

మార్కెట్లోకి వన్‌ప్లస్ 10ఆర్ 5జి

న్యూఢిల్లీ : గ్లోబల్ టెక్నాలజీ బ్రాండ్ వన్ ప్లస్ భారత మార్కెట్లోకి వన్‌ప్లస్ 10ఆర్‌ను విడుదల చేసినట్లు ప్రకటించింది. దీన్ని మీడియాటెక్ డైమెన్సిటీ 8100-మాక్స్ చిప్‌సెట్ ద్వారా డిజైన్ చేసినట్లు పేర్కొంది. దీర్ఘకాల, అత్యంత అధునాతన కూలింగ్ సిస్టమ్ కలిగి ఉంటుందని తెలిపింది. 10 నిమిషాల చార్జింగ్‌తో ఒక్క రోజుకు కావాల్సిన శక్తి అందించగలదని పేర్కొంది. వెనుకాల 50 ఎంపి సోనీ ఐఎంఎక్స్ 766 కెమెరాతో పాటు 2ఎంపి, 8ఎంపి కెమెరాలతో పాటు సెల్ఫీ కోసం 16 ఎంపి కెమెరాలను అమర్చినట్లు తెలిపింది. రెండు వేరియంట్లలో లభించే ఈ ఫోన్ ధరలను రూ.38,999గా, రూ.43,999గా నిర్ణయించినట్లు వెల్లడించింది.

ఇళ్ల ధరలు 7.5 శాతం పెరగొచ్చు

- **రాయిటర్స్ పోల్**

న్యూఢిల్లీ : ప్రస్తుత ఏడాదిలో దేశ వ్యాప్తంగా ఇళ్ల ధరలు 7.5 శాతం పెరుగొచ్చని రాయిటర్స్ పోల్‌లో వెల్లడయ్యింది. గత ఐదేళ్లలో ఈ పెరుగుదలనే గరిష్టమని పేర్కొంది. మే 11-27 మధ్య 13 మంది ప్రాపర్టీ నిపుణుల అభిప్రాయాలను సేకరించి ఓ రిపోర్ట్‌ను రూపొందించింది. వచ్చే ఏడాది, 2024లోనూ గృహాల ధరలు సగటున 6.0 శాతం పెరుగొచ్చని మెజారిటీ నిపుణులు అభిప్రాయపడ్డారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) రెపోరేటును 40 బేసిస్ పాయింట్లు పెంచి 4.40 శాతానికి చేర్చడంతో పాటుగా, ముడి సరుకుల ధరలు పెరగడంతో నిర్మాణ రంగ వ్యయం పెరగనుందని జెఎల్‌ఎల్ రీసెర్చ్ డైరెక్టర్ రోహన్ శర్మ పేర్కొన్నారు. మధ్యస్థ, దీర్ఘకాల డిమాండ్ బలంగానే ఉండనుందన్నారు. భవిష్యత్తులో వడ్డీ రేట్లు మరింత

పెరుగొచ్చన్నారు. వచ్చే 2,3 త్రైమాసికాల్లో కొనుగోలు దారులు అవకాశాలను ఉపయోగిం చుకోవచ్చన్నారు. తొలిసారి గృహాలను కొనుగోలు చేసే వారు మాత్రం మరో రెండేళ్లు వేచి చూసే అవకాశం ఉందన్నారు. ప్రస్తుత, వచ్చే ఏడాదిలో ముంబయి, ఢిల్లీ, ఎన్‌సిఆర్‌లో ధరలు 4-5 శాతం పెరుగొచ్చని నిపుణులు అంచనా వేశారు. బెంగళూరు, చెన్నయ్‌లలో 5.5-6.5 శాతం మధ్య ధరలు పెరుగొచ్చన్నారు.

జతపత్రం IV
(చూడండి నిబంధన 8(1)
స్వాధీన నోటీసు
(స్థిరాస్తి కోసం)

పేర్కొనడం ఏమనగా,

దిగువ సంతకం చేసిన వారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఇన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ చట్టం, 2002 కింద **ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (CIN:L65922DL2005PLC136029)** యొక్క అధికృత అధికారి మరియు సెక్యూరిటీస్ ఇంట్రెస్ట్ (ఇన్ఫోర్స్‌మెంట్) నిబంధన, 2002 యొక్క నిబంధన 3 లోని సెక్షన్ 13 (12) కింద హక్కులను వినియోగించుకుంటూ, లోన్ అకౌంట్ నం **HHLGUN00385085** లో తేదీ **10.02.2022** నాటికి నోటీసులో పేర్కొన్న **రూ. 43,57,954.35 (నలభై మూడు లక్షల యాభై ఏడు వేల తొమ్మిది వందల యాభై నాలుగు రూపాయల ముప్పై ఐదు పైసలు మాత్రమే)** అసలు మొత్తాన్ని దానిపై అయ్యే వడ్డీతో సహా, ఈ నోటీసు అందిన తేదీ నుంచి 60 రోజులలోపున తిరిగి చెల్లించవలసిందిగా ఋణం తీసుకున్న వారైన **బాల శౌరీ బాబు వేమ అలియాస్ బాల శౌరీ బాబు వి. ప్రొప్రైటర్ అమరావతి మల్టీ ప్యాకేజింగ్ ఇండస్ట్రీస్ మరియు స్వాతి వేమ** లను కోరుతూ తేదీ **08.02.2022** నాడు డిమాండ్ నోటీసు జారీ చేయడం జరిగింది.

ఋణం తీసుకున్న వారు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు, పేర్కొన్న చట్టం సెక్షన్ 13(4) లోని పేర్కొన్న నిబంధన 8 ప్రకారం తేదీ **27.05.2022** నాడు అతనికి గల హక్కును వినియోగించుకుంటూ దిగువ సంతకం చేసిన వారు దిగువ **ఆస్తిని స్వాధీనం** చేసుకున్నారని ఋణం తీసుకున్న వారికి మరియు సాధారణ ప్రజానికానికి నోటీసు జారీ చేస్తున్నారు.

ప్రత్యేకించి ఋణం తీసుకున్న వారికి మరియు సాధారణ ప్రజానీకానికి ఈ ఆస్తి విషయంలో వ్యవహారాలు కొనసాగించవద్దని హెచ్చరించడమైనది మరియు దీని విషయంలో ఏవైనా లావాదేవీలు జరిపితే తేదీ **08.02.2022** నాటికి **ఇండియా బుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కి రూ. 43,57,954.35 (నలభై మూడు లక్షల యాభై ఏడు వేల తొమ్మిది వందల యాభై నాలుగు రూపాయల ముప్పై ఐదు పైసలు మాత్రమే)** మొత్తాన్ని మరియు దీనిపై అయ్యే వడ్డీతో సహా చెల్లించవలసి ఉంటుంది.

సెక్యూర్డ్ ఆస్తులని రిడీమ్ చేసుకునేందుకు చేసుకునేందుకు లభించే సమయానికి చట్టంలోని సెక్షన్ 13 కోని ఉప-సెక్షన్ (8) నిబంధనలపై దృష్టి పెట్టవలసిందిగా రుణ గ్రహీతను ఆహ్వానించడం జరుగుతోంది.

స్థిరాస్తి వివరాలు

ఫ్లాట్ బేరింగ్ నంబర్ 503 ''గేట్‌వే రెసిడెన్సీ'' యొక్క నాల్గవ అంతస్తులో, మొత్తం 1225 చదరపు అడుగుల (సాధారణ ప్రాంతాలు మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లో ఒక కార్ పార్కింగ్ ప్రాంతంతో సహా) గుంటూర్ జిల్లాలోని భూమిపై ఉన్న కొరిట్పాడు రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, గుంటూర్ మునిసిపల్ కొరిటేపాడు విలేజ్ బేరింగ్ కార్పోరేషన్ పరిమితులు డి. నంబర్ 156/3 బి, ఏసీ లేనిది. 3-55 సెంట్లు ఉంది. దీనిలో 888.8 చదరపు గజాల వరిధి, దీనిలో రహదారి వెడల్పు కోసం గుంటూర్ మునిసిపల్ కార్పొరేషన్‌కు 42.74 చదరపు గజాల సైట్ బహుమతిగా ఇచ్చింది, మిగిలిన ప్రదేశంలో 846.06 చదరపు గజాల వరిధి ''గేట్‌వే రెసిడెన్సీ'' నిర్మించబడింది (సమీప డోర్ నంబర్ 11-959/1,2), గుంటూర్ 522007, ఆంధ్రప్రదేశ్‌తో పాటు 42.303 చదరపు గజాలు లేదా 33.36 చదరపు మీటర్ల దూరంలో 846.06 చదరపు గజాలు లేదా 707.39 చదరపు మీటర్ల సైట్ యొక్క అవిభక్త పేర్కొనబడని మరియు అవిశ్వాసి లేని వాటా భూమి మరియు ఫ్లాట్ దీని ద్వారా సరిహద్దులుగా ఉన్నాయి:

తూర్పు : ఆకాశం, సాధారణ మెట్లు మరియు సాధారణ కారిడార్ — పశ్చిమం : ఆకాశం
ఉత్తరం : ఆకాశం — దక్షిణం : ఆకాశం

తేదీ : 27.05.2022
స్థలం : గుంటూరు

అధికృత అధికారి
ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ICICI Home Finance

కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, అందేరి -కుర్లా రోడ్, అందేరి (ఈస్ట్), ముంబాయి-400059, ఇండియా
శాఖ కార్యాలయం: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, 2అంతస్తు, 40-10129/1, ఆర్‌సిసి బిల్డింగ్, మమతా గాంధీ రోడ్డు, చంద్రమౌలీపురం, విజయవాడ-520010

[రూల్ 8(6)కు నిబంధన చూచుట]
స్థిరాస్తుల విక్రయం కొరకు నోటీసు

సెక్యురిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నిబంధనతో చదువుతూ ది సెక్యురిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యురిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల విక్రయం కొరకు ఇ-వేలం విక్రయం నోటీసు.
సెక్యూర్డ్ క్రెడిటార్‌కు దిగువ వివరించిన తనాఖాపెట్టిన/చార్జ్‌చేసిన స్థిరాస్తిని, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనం చేసుకొని "ఏది ఎక్కడ ఉందో", "ఆ పద్ధతిన" మరియు "ఏదిఏమైనా ఆవిధంగా" విక్రయించబడునని సాధారణ ప్రజానీకం మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇక్కడ నోటీసు ఇవ్వడమైనది, సంక్షిప్త వివరాల ప్రకారం దిగువ ఇవ్వబడినాయి;

క్ర. సం	రుణగ్రహీత(లు)/సహ రుణ గ్రహీతలు /హామీదారులు/పట్టుబడ్డ వారసులు. లోను ఖాతా నం.	తెలిసిన రుణభారాలతో సెక్యూర్డ్ అస్సెట్(ల) వివరాలు, ఏవైనా	మొత్తం బకాయిలు	రిజర్వ్ ధర / బయానా మొత్తం	అస్థి తనిఖీ తేది మరియు సమయం	వేలం తేది & సమయం
(A)	(B)	(C)	(D)	(E)	(F)	(G)
1.	కెఎస్ఎస్ఎస్ఎస్ ప్రసాద్ (రుణగ్రహీత) లోను ఖాతా నం. LHVJW00001327445	కొత్త డో.నెం. 23-23-19, పాత డో.నెం. 23-23-19ఎ, కొత్త మూల్యాంకనం నెం. 125779, ఆర్.ఎస్.నెం. 118/3, మున్సిపల్ వార్డు నెం. 47, సత్యనారాయణపురం, విజయవాడ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, కృష్ణాజిల్లా-520011.	రూ. 43,63,788/- (27-మే-2022 నాటికి)	Rs. 48,92, 201/- / Rs. 4,89,220/-	29th June, 2022 11:00 AM-03:00 PM	01st July, 2022 02:00-03:00 PM
2.	సతీష్ బాబు ఎమ్‌వి (రుణగ్రహీత) లోను ఖాతా నం. LHVJW00001292587	ఫ్లాట్ నెం., డో.నెం. 7-43 దగ్గర, ఆర్.ఎస్. నెం. 219/7, 220/5, 220/6, 222/1, ఫ్లాట్ నెం. 210, ఒకటవ అంతస్తు, ఎ-బ్లాక్ సన్‌ఫ్లవర్ స్టైన్డర్స్ సిటీ, చల్లపల్లి గ్రామపంచాయతీ మరియు మండలం, కృష్ణా జిల్లా, ఎ.పి. పిన్-521126. ఎ.పి. పిన్-521126.	రూ. 40,41,337/- (27-మే-2022 నాటికి)	Rs. 18,00, 000/- / Rs. 1,80, 000/-	29th June, 2022 11:00 AM-03:00 PM	01st July, 2022 02:00-03:00 PM

మా వేలం ఏజెన్సీ ఆక్షన్ టైగర్ వెబ్‌సైట్ (URL Link-https://sarfaesi.auctiontiger.net/EPROC/) మీద ఆన్‌లైన్ వేలం నిర్వహించబడును. జూన్ 30, 2022న సా.5.00 గం.లలోపు వరకు తదుపరి వడ్డీతో మొత్తం బకాయిలు చెల్లించుటకు తనాఖాదారులు/నోటీసు ఇవ్వడమైనది లేకపోతే ఈ సెక్యూర్డ్ అస్సెట్స్ పైన షెడ్యూల్ ప్రకారం విక్రయించబడును.
కాగోరు బిడ్డర్(లు) బయానా (ఇఎండి) ఆర్‌టిజిఎస్/డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) (కాలమ్స్ ఇ చూచుట) ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, 2వ అంతస్తు, 40-1-129/1, ఆర్‌సిసి బిల్డింగ్, మమత గాంధీ రోడ్డు, చంద్రమౌళిపురం, విజయవాడ-520010 లేదా జూన్ 30, 2022న సా.04:00 గం.లలోపు దాఖలు చేయాలి. దయచేసి గమనించండి, కాగోరు బిడ్డర్(లు) ఒకవేళ పైన పేర్కొన్న సమయం ప్రకారం వారి ఆఫర్ దాఖలు చేయనట్లయితే అప్పుడు టెండర్ డాక్యుమెంట్‌ల యొక్క సంతకంచేసిన కాపీ ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, 2వ అంతస్తు, 40-1-129/1, ఆర్‌సిసి బిల్డింగ్, మమత గాంధీ రోడ్డు, చంద్రమౌళిపురం, విజయవాడ-520010 లేదా జూన్ 30, 2022న సా.05:00 గం.లలోపు దాఖలు చేయాలి. బయానా డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్-ఆక్షన్" పేరిట ఏదైనా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి విజయవాడ వద్ద చెల్లించాలి.
తనిఖీకి సంబంధించిన ఏదైనా తదుపరి వివరణలకు, వేలం నియమాలు మరియు షరతులు లేదా టెండర్ల దాఖలు, 7021072869 మీద ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ను దయచేసి సంప్రదించండి.
అధీకృత అధికారి ఎలాంటి కారణం చూపకుండా అన్ని బిడ్‌లు లేదా ఏదైనా తిరస్కారం చేసే హక్కు కలదు. విక్రయం వివరాణత్మక నియమాలు మరియు షరతులు, https://www.icicihfc.com/ దయచేసి చూడండి..

తేది: జూన్ 01, 2022
ప్రదేశం: కృష్ణా

అధీకృత అధికారి
ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

IKF FINANCE

IKF Finance Limited
Regd. Off.: 40-1-144, Corporate Centre, M.G. Road, VIJAYAWADA – 520 010 **Phone**: 866+2474644, 2474633
Fax: 0866+2485755 **Email**: ikffinance@gmail.com
Website: ikffinance.com

Statement of Audited Financial Results (Consolidated) for the Quarter and Year Ended March 31, 2022

Financial Results for the Quarter and Year Ended March 31, 2022
Rs. in Lakhs

| | Particulars | Year Ended March 31, 2022 (